హైదరాబాద్ వార్త

ప్రపంచ స్థాయిలో పోటీకి యువతను సిద్ధం చేయాలి

చార్మినార్, ఆగస్టు 5, ప్రభాతవార్త : జ్ఞానం,సాంకేతికత,నైపుణ్యాలు ఉన్నవారే ప్రస్తుతం ఉన్న పోటీలలో విజయం సాధించగలరని,అందుకు అనుగుణంగా యువతను ప్రపంచ స్థాయిలో పోటీకి సిద్ధం చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ జి.బాల క్రిష్ణారెడ్డి అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో మంగళవారం అప్రెంటీస్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రొగ్రాములపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడు వేలాది మందికి ప్రేరణ నిచ్చే శక్తి కలిగి ఉంటాడని తెలిపారు.రోజు,రోజుకు ఉన్నత విద్యా రంగంలో వస్తున్న మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని విద్యార్థులను భవిష్యత్తు దిశగా నడిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు.జాతీయ విద్యా విదానం 2020 భారత విద్యా రంగంలో గేమ్ చేంజర్‌గా నిలిచిందని,విద్యార్థి మూర్తిమత్వ వికాసానికి బహుశాఖీయ అభ్యాస విధానాలను ప్రవేశపెట్టి విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఎఎస్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఎఇడిపి ప్రొగ్రాముల ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.బాల భాస్కర్, ఐపిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి,కాలేజి ఐక్యూయేసీ కో ఆర్డినేటర్ మిగతా 3లో

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ జి.బాల క్రిష్ణారెడ్డి

రహదారి కుంగిపోవడంతో అటుగా వెళుతున్న లారీ గుంతలో కూరుకుపోయిన దృశ్యం

బంజారాహిల్స్‌లో తప్పిన పెను ముప్పు

-కుంగి కుప్పకూలిన నాలాపై రహదారి - పైప్‌లైన్ బలహీనతే కారణం

- గుంతలో కూరుకుపోయిన వాటర్ ట్యాంకర్ - డ్రైవర్, క్లీనర్‌కు తీవ్ర గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: నగర నడిబొడ్డున..ప్రముఖులు నివాసం ఉండే ఏరియాలో రోడ్డు కుంగిపోయింది. నాలాపై ఉన్న రోడ్డు కూలిపోయింది. ఈ ఘటన మంగళవారం ఉదయం బంజారాహిల్స్‌లోని రోడ్ నెం1లో చోటు చేసుకుంది. భారీ వర్షాల ప్రభావంతో రోడ్డు ఆకస్మాత్తుగా కుంగిపోవడంతో, ఆ మార్గంలో వెళ్తున్న వాటర్ ట్యాంకర్ గుంతలో ఇరుక్కుపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, జిహెచ్ఎంసి సిబ్బంది క్షతగాత్రులను బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కుంగిన ప్రాంతం కింద నాళా పైప్‌లైన్ ఉండటం, భారీ వర్షం కారణంగా నేల బలహీనపడటం వల్ల ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు కుంగిపోవడంతో బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాటర్ ట్యాంకర్‌ను బయటకు తీయడానికి ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. పెద్ద వాటర్ ట్యాంకర్ మిగతా 3లో

రేషన్ కార్డుల పంపిణీలో రగడ

సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో సాక్షాత్తు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమక్షంలో ప్రోటోకాల్ వివాదం తలెత్తి బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ఘర్షణకు దారి తీసింది. సీనియర్ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి

- ■ప్రోటోకాల్ పాటించలేదని సబితారెడ్డి తీవ్ర నిరసన
- ■మంత్రి శ్రీధర్‌బాబు ఎదుటే ఘర్షణకు దిగిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు
- ■అభ్యంతరం ఉంటే బయటకు వెళ్ళొచ్చని మంత్రి అసహనం
- ■కార్డుల పంపిణీని అడ్డుకోవద్దని విజ్ఞప్తి

ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మల్లాపూర్ వైఎఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో వేదికపై స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మంత్రి పక్కనే ఆసీనులై ఉండడం పట్ల బిఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు కెఎల్ఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రోటోకాల్ పాటించాలని డిమాండ్ చేశారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం పెద్ద పెట్టున కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఇరు వర్గాల నినాదాల హోరుతో సభకు తీవ్ర అంతరాయం కలగగా పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఒక వైపు సబితారెడ్డి తమ పార్టీ నాయకులను కార్యకర్తలను శాంతంగా ఉండాలని కోరినా వారు ససేమిరా అన్నారు. అదే విధంగా కెఎల్ఆర్ సైతం తమ పార్టీ నేతలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎంతకీ గొడవ సద్దుమణగక పోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్‌బాబు పేదలకు అందిస్తున్న రేషన్‌కార్డుల పంపిణీని అడ్డుకోవద్దని ఒక వేళ అభ్యంతరం ఉంటే బయటకు వెళ్ళి చేసుకోవాలని ఘాటుగా అన్నారు. ఈ నేపథ్యంలో సబితారెడ్డి సైతం ఘాటుగా స్పందిస్తూ ప్రభుత్వ కార్యక్రమమైన రేషన్‌కార్డుల పంపిణీలో ప్రోటోకాల్ పాటించమని అంటున్నామని, పార్టీ పరంగానే ఇస్తున్నామని అంటే మమ్మల్ని కార్యక్రమానికి పిలవద్దని మిగతా 3లో

ప్రోటోకాల్ పాటించకపోవడంతో సభను బహిష్కరించి బయటకు వచ్చిన సబితా ఇంద్రారెడ్డి

విఐపి ముసుగులో టోపీ

కెపిహెచ్‌బిలో ఓ మహిళకు ఎర

రీమోడలింగ్ చేస్తానని నమ్మించి నాలుగు తులాల బంగారు గొలుసు స్వాధీనం

అదనంగా రూ. లక్ష వసూలు

ఫోన్ స్విచ్‌ఆఫ్ చేయడంతో పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

గతంలోనూ పలు నేరాల చిట్టా

నిందితుడిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు

జెఎన్‌టియూహెచ్ వద్ద నిందితుడి అరెస్టు

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 5, ప్రభాతవార్త : తాను ఎంపీ కొడుకునని, న్యూరో సర్జన్‌నని నమ్మించి వీఐపీ ముసుగులో మోసాలకు పాల్పడుతున్న ఓ నిందితున్ని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన వాయిల వెంకటేశ్వర్లు (29) డా. విక్రాంత్ రెడ్డి అనే నకిలీ పేరుతో మోసాలకు పాల్పడుతూ వస్తున్నాడు. కేపీహెచ్‌బీలోని సితార ఉమెన్స్ పీజీ హాస్టల్ నడుపుతున్న ఒక మహిళను నిందితుడు మోసం చేశాడు. తన బంధువులు, జూనియర్లను హాస్టల్‌లో చేర్పించే నెపంతో ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. తాను జూబ్లీహిల్స్‌లో జ్యువెలరీ షాపు నడుపుతున్నానని నమ్మించి, ఆమె బంగారు గొలుసును రీమోడలింగ్ చేస్తానని తీసుకున్నాడు. రీమోడలింగ్ కోసం మరింత బంగారం అవసరమని చెప్పి, ఆమె నుంచి ఆన్‌లైన్‌లో రూ. 55,000, నగదు రూపంలో రూ.45,000 మొత్తం కలిపి 1 లక్ష రూపాయలు తీసుకున్నాడు. లక్షతోపాటు 4 తులాల బంగారు గొలుసు తీసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు. నిందితుడు వెంకటేశ్వర్లు గతంలోనూ ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు నమోదయ్యాయి. బాలానగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ఏసీపీ ఇ. రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో కేపీహెచ్‌బీ పోలీసులు సోమవారం సాయంత్రం జేఎన్‌టీయూహెచ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేయనున్నట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

నిందితుడు వెంకటేశ్వర్లు

చెత్త తియ్యండి మహాప్రభో

సికింద్రాబాద్ బోయినపల్లిలో జనావాసాల మధ్య ఉన్న అంజయ్య నగర్ రోడ్డుపై నిత్యం చెత్త వేస్తున్నారు. దీంతో ఈ మార్గం డంపింగ్ యార్డుగా మారింది. అటుగా రాకపోకలు చేస్తున్న స్థానికులు దుర్గంధం భరించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇక కుటుంబం అంతా ఒకే చోట ఓటు

వేర్వేరు బూత్‌లలోని ఓట్లను ఒకేదగ్గరకు చేర్చేయత్నం

'నజరీ నక్ష' పేరుతో మార్పులు చేర్పులకు ఇసి సన్నాహాలు

ఓటరు జాబితాలో సమూల మార్పులకు ముమ్మర సర్వే

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా తయారీలో అనేక రకాల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఎన్నికల సంఘం పోలింగ్ బూతులపై నజర్ పెట్టింది. నజరీ నక్ష పేరుతో పోలింగ్ బూతుల భౌగోళిక స్వరూపాన్ని మార్చాలని నిర్ణయించింది. దీంతోపాటు ఎన్నికలు లేని సమయంలో ఓటరు వివరాలు ఒక పోలింగ్ బూతులో ఉంటే ఎన్నికల సమయంలో మాత్రం మరో పోలింగ్ బూత్‌కు చేరుతుంది. ఒక్కోసారి ఓటు కూడా ఉండదు. ఒక్కమాటలో చెప్పాలంటే ఒక కుటుంబంలో ఐదుగురు ఓటర్లు ఉంటే ఒక్కొక్కరి ఓటు ఒక్కో పోలింగ్ బూత్‌లో ఉంటుంది. ఆపోలింగ్ బూతులు తిరుగలేక కొంత మంది ఓటు హక్కును సైతం వినియోగించుకోలేని పరిస్థితి ఉంటుంది. అయితే ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే హైదరాబాద్ జిల్లాలోని పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో సమూల మార్పులు చేసేందుకు సర్వే చేయాలని నిర్ణయించింది.

హైదరాబాద్ జిల్లాలో...

హైదరాబాద్ జిల్లాలో ప్రస్తుతం 61,43,255 జనాభా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీరిలో పురుషులు 23,53,151 మహిళలు 22,70,292 మంది ఉన్నారు. అయితే రెండులోక్ సభ నియోజకవర్గాలు, 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటి పరిధిలో జూన్ వరకు 46,23,788 మంది ఓటర్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీరిలో విదేశీ ఓటర్లు 993, వికలాంగులు 27,484, 80ఏండ్లు దాటిన ఓటర్లు 89,929, 18-19 ఏండ్ల వయస్సు కల్గిన యువ ఓటర్లు 40,921 మంది ఉన్నారు. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులు(సర్వీసు ఓటర్లు) 404మంది ఉన్నట్టు అధికారులు లెక్కతేల్చారు.

ఒకే పోలింగ్ బూత్‌లో కుటుంబ సభ్యుల ఓట్లు...

ఓటరు జాబితా తయారీ, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల సమయంలో స్థానిక రాజకీయ కారణాలతో ఓటరు గజిబిజిగా మారడంతో తమ ఓటు ఏ పోలింగ్ బూతులో ఉందో తెలుసుకోవడం గగనంగా మారింది. ఇలాంటి పరిస్థితికి ఎన్నికల సంఘం చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఒక కుటుంబంలోని సభ్యులకు చెందిన ఓట్లన్ని ఒకే పోలింగ్ బూతులో ఉండేవిధంగా చర్యలు చేపట్టింది. ఒక వేళ పోలింగ్ బూత్ పరిధిలో లేకపోతే ప్రస్తుతం అడ్రస్ కు ఫామ్8 ద్వారా ఓటు మార్చుకోవాలని అధికారులు చెబుతున్నారు.

బీఎల్ఓల సర్వే..

హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ భౌగోళిక స్వరూపం మార్చడంతోపాటు, ఒక కుటుంబానికి చెందిన ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేవిధంగా బీఎల్ఓల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 1675 ప్రాంతాల్లో 3,984 పోలింగ్ స్టేషన్లకుగాను 3,984 మంది బూత్ లెవల్ ఆఫీసర్లు ఉన్నారు. సర్వే సమయంలో ఓటర్లంతా అధికారులకు సహకరించాలని కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

అనుమతిలేని ఆసుపత్రులపై కొరడా

గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిచందన ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: జిల్లాలో అనుమతి లేని ఆసుపత్రులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్ పలని, డీసీపీ డాక్టర్ లావణ్య తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అనుమతి లేని ఆసుపత్రులను మిగతా 3లో

మందులు కొరత రాకూడదు

సమయపాలన పాటించండి

ఆసుపత్రికి వచ్చేరోగులకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: జిల్లాలో వర్షాలు తరుచుగా పడుతున్నందున వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా వర్షాలు పడుతున్నందున ఆసుపత్రులకు వచ్చే రోగులకు టెస్ట్‌లు చేపట్టి వైద్య చికిత్సలు అందించాలని ఆమె సూచించారు. ఆరోగ్య తెలంగాణ ఉండాలన్నదే సి.ఎం ముఖ్యలక్ష్యమన్నారు. అలాగే అన్ని పీహెచ్సీలలో మందులు కొరత లేకుండా, వైద్య అధికారులు సమయపాలన పాటించి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. అదేవిదంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలను తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఆసుపత్రి పరిధిలో ఉన్నటువంటి చిన్నపిల్లలకు ఇమ్యునైజేషన్ నూరు శాతం అందాలని సూచించారు. ఐఎల్ ఆర్ గదిలోని మెడిసన్, ఇమ్యునైజేషన్ బాటిల్స్ పరిశీలించారు. ముఖ్యంగా ఆస్పత్రి పరిధిలో ఉ మిగతా 3లో

భామలు సయ్యా..

బంజారాహిల్స్‌లో మంగళవారం జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పలువురు మహిళలు వివిధ ప్రదర్శనలతో ఆకర్షించారు.

ఢిల్లీలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు స్వాగతం పలికిన నగరనేతలు

హస్తినకు చేరిన బిసి ఫైట్

3లో

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు ఘనస్వాగతం

42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకూ కాంగ్రెస్ పోరుబాట ఆగదని వెల్లడి

స్నాప్ చాట్‌లో మైనర్‌కు వల

ప్రేమ పేరుతో సహజీవనం

నిందితునిపై పోక్సోకేసు నమోదు

మేడిపల్లి , ఆగస్టు 5 ప్రభాతవార్త : యువకుడిపై పోక్సో కేసు నమోదు అయినా ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేడిపల్లికి చెందిన బాలిక(17) తన చిన్నతనంలోనే తన తల్లి, బావకు పిల్లలు లేని కారణంగా బాలికను వారికి దత్తత ఇచ్చారు. అప్పటి నుంచి వారితోనే మేడిపల్లిలో పెరిగింది. పెంపుడు తల్లి సంవత్సరం క్రితం క్యాన్సర్‌తో మరణించగా, అప్పటి నుంచి బాలిక చదువు మానేసి తండ్రితోనే ఒంటరిగా నివసిస్తోంది. ఈ సందర్భంగా బాలికకు ఒక సంవత్సరం నుండి స్నాప్ చాట్‌లో అలియాబాద్ నివాసితుడు పరిగి రవి తేజ (23)కు పరిచయం అయ్యాడు. నిందితుడు ఇదే అదునుగా చేసుకుని మిగతా 3లో

నిందితుడు రవి తేజ

మురికివాడల్లో పేదలపై దృష్టిపెట్టండి

కంటోన్మెంట్, ఆగస్టు 5, ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలతో పాటు పలు సేవా కార్యక్రమాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. క్రియా సంఘ్ సొసైటీ, కె.ఎస్.ఎస్. చారిటబుల్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మంగళ వారం రసూల్ పురాలో నిర్వహిం చిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ క్రియా సం ఘ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కరోనా విపత్కర సమయంలో పేదలకు నిత్యవసర సరుకులు, కిట్లు పంపిణీ చేయ డం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇటుక గోపి, మల్లేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జంపనప్రతాప్, నయీం తదితరులు

మోండా డివిజన్‌లో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

అడ్డగుట్ట, ఆగస్టు 5, ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై జిహెచ్ఎంసి అధికారులు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ మోహన్ రెడ్డి, బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకూ నాయక్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది, జవాన్లు, సూపర్ వైజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రోడ్ల మరమ్మతులు డిషెల్టింగ్, వీధి దీపాలు సమస్యలు, చెట్ల కొమ్మలు కొట్టడం, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు పెన్సింగ్ వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో కాలనీ వాసులు భాగస్వామ్యం అయ్యేలా చైతన్య పరచాలన్నారు. పాట్ మార్కెట్, సజ్జన్ లాల్ స్ట్రీట్, మారుతీ వీధి, బండి మెట్టు, ఆల్ఫాహోటల్ పరిసర ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు.

పర్యటిస్తున్న జాయింట్ కమిషనర్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్ దీపిక

వైభవంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

సైఫాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో మంగళవారం పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఉదయం అగ్ని ప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్ర మాలు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవారికి అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. తిరుమల నుంచి వచ్చిన వైదిక నిర్వాహకులు బి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన సిబ్బంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. వేలాది మంది భక్తులు ఈ పవిత్రోత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమాలలో ఈఓ యు.రమేష్, కే.రామిరెడ్డి, అధికారులు శ్రీనివాస్, మణికంఠ, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవారికి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు

మల్లేష్ హత్య కేసును వక్రీకరిస్తే సహించబోం

అసలు దోషులను కఠినంగా శిక్షించాలి

ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నాయకులు లక్ష్మయ్య డిమాండ్

ముషీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం, కిషన్‌రావుపేటకు చెందిన నల్లూరి మల్లేష్ హత్యకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకులైన వారిని అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నాయకులు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితుడు మల్లేష్‌ను నిందితునిగా, నిందితులను బాధితులుగా చూపించటానికి ప్రయత్నిస్తున్న పోలీసులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడు మల్లేష్‌ను ఆర్థికంగా అణచివేసి, తన నుండి 20 లక్షల రూపాయలు ప్రత్యక్షంగా దోచుకున్న నైనాల రాజిరెడ్డి, మల్లారెడ్డిల ఆస్తిని జప్తు చేయాలని, దళిత బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓయూ ప్రొఫెసర్ వెంకట్‌దాస్, కుల నిర్మూలన అసమానతల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి గోవింద్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఇంద్రవల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త : నాచారంలో 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బీఎల్ఆర్, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. భవాని నగర్‌లో వీధి నెంబర్ 3, 4, 5 లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్నేహపురి కాలనీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం రూ.4 లక్షల రూపాయల వ్యయంతో వీఎస్‌టీ కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణంనాచారం ఎర్రకుంట లోని హిందూ శ్మశాన వాటికలో రూ. 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు, అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లు కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, ఏఈ వినీత్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, కార్పొరేటర్ సాయిజన్ శేఖర్

కల్తీ ఆహారం నియంత్రణపై చిన్నారుల ఆవిష్కరణ

నాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త : భారత మహిళా సైంటిస్ట్ అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచ్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో మానవుల ఆరోగ్యంపై కల్తీ ఆహారం చూపే ప్రభావాలపై పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. డాక్టర్ పద్మజ, ప్రొఫెసర్ విజయ ఖాదర్, డాక్టర్ కల ్పన, డాక్టర్ సత్యవాణి న్యాయనిర్ణేతలుగా హాజరయ్యారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 35 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని సృజనాత్మకంగా తమ ఆలోచనలను ప్రదర్శించారు. అన్వేహోతా మొదటి బహుమతిని, ఎస్. సూర్యవిఘ్నేష్ రెండవ బహుమతిని, కేతన్ రెడ్డి యద్దుల మూడవ బహుమతిని గెలుచుకున్నారు. తనిశ్కా తన్మయీ దాష్‌కు కన్సోలేషన్ బహుమతి లభించింది. స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అలాగే స్కూల్ బృందం ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రారంభించాలని సూచించారు.

పోస్టర్ తయారీ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

టీమిండియా విజయంతో హర్షం

చార్మినార్,ఆగస్టు 5 ప్రభాతవార్త : ఇంగ్లాండుతో జరిగిన ఐదో టెస్ట్‌లో టీమిండియా సంచలన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం మదీనా సర్కిల్ వద్ద మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్,యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, రిషబ్ పంత్, భారత్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ చిత్రాలను బొమ్మలకు అతికించి సంబు రాలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బు ఖారీ మాట్లాడుతూ ఇంగ్లాండు జట్టుతో జరిగిన ఐదో టెస్ట్‌లో టీమిండియా అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.

పాతబస్తీ మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద మిఠాయిలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇంద్రానగర్‌లో యువకుడి హత్య

నిద్రపోతుండగా బండరాయితో దాడి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 5, ప్రభాతవార్త : బోరబండ ఇంద్రానగర్‌లో దారుణం చోటు చేసుకుంది. మద్యం తాగి ఇద్దరి మధ్య తలెత్తిన వివాదం ఓ యువకుడి హత్యకు దారితీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్ణటక రాష్ట్రం కోల్కుంద దొడ్డ తాండకు చెందిన బస్వరాజ్ రాథోడ్(23) వరుసకు సోదరుడైన ప్రేమ్‌రాజ్ రాథోడ్(22), కుమార్ కలిసి బోరబండ ప్రాంతం ఇందిరా నగర్‌లో నాలుగు నెలలుగా అద్దెకు ఉంటున్నారు. బస్వరాజ్, ప్రేమ్‌రాజ్ డ్రైవింగ్ వృత్తిలోను, కుమార్ ఇటుక లారీలపై కూలీగా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి బస్వరాజ్, ప్రేమ్‌రాజ్ మధ్య పర్వత్‌నగర్‌లో గొడవ జరిగింది. ఈ క్రమంలో ప్రేమ్‌రాజ్‌ను బస్వరాజ్ కొట్టాడు. దీంతో ప్రేమ్‌రాజ్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశాడు. పోలీసులు పిలిస్తే బస్వరాజ్ మాదాపూర్ వెళ్లలేదు. ఆ కోపంతో ప్రేమ్‌రాజ్ సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు నిద్రపోతున్న బస్వరాజ్ తలపై గ్రానెట్ రాయితో మోదాడు. తలకు తీవ్రమైన గాయమైన బస్వరాజ్‌ను బంధువులు వెంటనే ననత్‌నగర్‌లోని రెనోవా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బస్వరాజ్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనా స్థలాన్ని వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్‌కుమార్, ఎస్ఆర్‌నగర్ ఏసీపీ రాఘవవేంద్రరావు, బోరబండ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేందర్‌గౌడ్ పరిశీలించి ఆదారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. నిందితుడు ప్రేమ్‌రాజ్‌ను బోరబండ పోలీసుల అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు బస్వరాజ్ రాథోడ్

బిసిలపై కపట ప్రేమ చూపిస్తే గుణపాఠం తప్పదు

సికింద్రాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త : బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ అసలు రంగు ప్రజలు అర్థం చేసుకున్నారని త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని మహంకాళి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. తాఫల్‌మండిలోని మధురానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ బిసిలను అడ్డుపెట్టుకొని 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్ కట్టబెట్టడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర మంత్రివర్గంలో బిసిలకు రావలసిన మంత్రి పదవులు కూడా ఒసిలకిచ్చి తన నిజ స్వరూపాన్ని చాటుకున్న రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తప్పు తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న మంత్రి పదవులను బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా 42 శాతం బిసిలకు కేటాయిస్తామని, అందులో ముస్లింలను చేర్చబోమని రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రకటించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తానని బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలతో ఆడుకుంటే కచ్చితంగా తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బిజెపి నాయకులు కన్నబి రామ్, ప్రకాష్ గౌడ్, వర్మ, హనుమంతు ముదిరాజ్, ఈఎల్ ప్రతాప్ కుమార్, దేవుడు కుమార్, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేకల సారంగపాణి

సమావేశంలో మాట్లాడుతున్న మహ్మద్ జమీల్ అహ్మద్

మీర్ కౌసర్ అలీ వారసులకు న్యాయం చేయాలి

మానవ హక్కుల కమిషన్ సలహాదారు మహ్మద్ జమీల్ అహ్మద్

ముషీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త: మీర్ కౌసర్ అలీ వారసులకు చెందిన భూమిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని మానవ హక్కుల కమిషన్ సలహాదారు మహ్మద్ జమీల్ అహ్మద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంపల్లి శివారు గ్రామం, పేట్ బషీర్‌బాగ్‌కు చెందిన సర్వే నెంబర్ 25'/1, 25/2,93 లో గల 254 ఎకరాల భూమిపై మీర్ కౌసర్ అలీ వారసులు పొజిషన్లో ఉన్నప్పటికీ ప్రభుత్వాధికారులు హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ పోలీసుల అండతో కంచె వేసేందుకు జేసీబీలతో పనులు ప్రారంభించారని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించిన పత్రాలు అన్నీ మీర్ కౌసర్ అలీ వారసుల వద్ద ఉన్నాయని, అయినప్పటికీ ఈ భూమి ప్రభుత్వానిదంటూ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులతో విచారణ జరిపించి, మీర్ కౌసర్ అలీ వారసులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మీర్ కౌసర్ అలీ వంశస్తులు మీర్ కౌసల్ అలీ, అప్రోజ్ అలీ, అహ్మద్ ఖాన్, యాసిన్ పాషా, మీర్ అర్బర్, మీర్ జావిద్, ఆకుల నవీన్ పాల్గొన్నారు.

ప్రముఖ గాయకుడు కళ్లేపల్లి మోహన్‌కు సత్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: అల్లం ఛాయ్ గ్రూప్, రాగా ఆర్ట్స్ అండ్ కల్చరల్స్, శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాహృదయులు, ప్రముఖ గాయకుడు కళ్లేపల్లి మోహన్‌కు 'గాన ప్రస్థానానికి యాభై వసంతాలు', ఐదు వేల యూట్యూబ్ అంతర్జాగీతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ వివరించారు. ఇదే సభలో 'మోహన' రాగ మహా మూర్తిమంతమాయే' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం ఏడవ తేదీన నగరంలో హిమాయత్‌నగర్‌లో అలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై కళ్లేపల్లి మోహన్‌ను సత్కరిస్తారని, ఇదే సభలో ప్రముఖ గాయనీ గాయకులచే సంగీత విభావరి ఉంటుందన్నారు.

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

బేగంపేట ఆగస్టు 5,ప్రభాతవార్త : బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ శ్రీవిజయ గణపతి ఆలయం జంక్షన్ ప్రాంతంలో భారీ వర్షం కారణంగా నాలా నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిన వ్యర్థాలను అధినఆకెలె జేసీబీ సహాయంతో తొలగించారు. ఏళ్ల తరబడిగా ఇక్కడ వ్యర్థాలు పేరుకుపోయాయని కాంగ్రెస్ నాయకుడు హాజీటోచర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటి తొలగింపుతో నీరు సాఫీగా పోతోందని, మరికొన్ని వ్యర్థాలను తొలగించాల్సి ఉందని చెప్పారు. జీహెచ్ఎంసీ డిప్యూటి ఈఈ మహేష్‌కుమార్, జీహెచ్ఎంసీ సివిల్ వర్క్స్ ఏఈ హెన్రీ, ఇన్స్‌పెక్టర్ గోపాల్, హైడ్రా అధికారి సుభాషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వంద 'రణభేరి' సభలు

రణభేరి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ముప్పారం ప్రకాశం

హైదరాబాద్,ఆగస్టు5,ప్రభాతవార్త: అంబేద్కర్, గాంధీజీల మధ్య సమాజంలో నెలకొన్న అబద్ధాలను బద్దలుకొట్టడానికి, మనువాదానికి, మత విద్వేషానికి వ్యతిరేకంగా జైభారత్ సామాజిక విప్లవ రణభేరి పనిచేస్తోందని రణభేరి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఖదిజ్జాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం చెప్పారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రణభేరి పోస్టర్ల, కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గాంధీ - అంబేద్కర్ల ఆశయాలు సాధిద్దాం.. మనువాదాన్నీ, మతోన్మాదాన్నీ అంతం చేద్దాం లక్ష ్యంతో ..జైభారత్ సామాజిక విప్లవ రణభేరి పేరిట 100 బహిరంగ సభలు నిర్వహిస్తున్నమని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 17న మొదటి సభ జోగిపేట లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కో కన్వీనర్ ఖదిజ్జాసి, జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్జాసి రజని, జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్జాసి లోక్ నాథ్, జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు ఖదిజ్జాసి వంశీ, జైభారత్ రాష్ట్ర అధ్యక్షులు కోల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఖదిజ్జాసి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్జాసి రాజు, ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్జాసి గణేష్ గల్లా, జైహో రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్జాసి దున్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశం తదితరులు

7 నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక పవిత్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి. శ్రీనాథ్ గౌడ్, సహాయ కమిషనర్ అన్నపూర్ణ వివరించారు. ఆగస్టు ఏడవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఏడవ తేదీన పవిత్ర ఆహ్వానం, స్వస్తివచనం, రక్ష బంధనం, ఋత్విక్‌కరణము, అగ్ని ప్రతిష్ఠ, హవనం, వేద ప్రబంధ పారాయణము, ఆరగింపు, మంత్రంపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఎనిమిది న స్వస్తివాచనం, మూర్తి హవనం, నవ కలశస్నపనం, అభిషేకం, వేద ప్రబంధ పారాయణము, ఆరగింపు, మంత్రంపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణఈ ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ధాన్యాధివాసం, శయ్యాధి వాసము, పుష్పాది వాసము, మూర్తి కుంభవాహన, పవిత్రమూర్తి హోమం ఉంటుందని, సాయంత్రం ఐదు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు హోమం, వేదప్రబంధ పారాయణాలు నిర్వహిస్తామని, 9న పూర్ణాముతి, 41 కలశాలతో అభిషేకం, తిరుమంజనము, మహానైవేద్యం, మంత్రపుష్పం, పవిత్ర ప్రదానం అనంతరం చందనగోష్టి, వేదపండితులకు సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

మహోర్ విద్యార్థి సంఘం నేత రజని కుమార్ ప్రసాద్‌కు సత్కారం

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త : తెలంగాణ నేతకాని మహోర్ విద్యార్థి సంఘం నగర ఇంచార్జ్‌గా బీరెల్లి రజిని కుమార్ నేత నియమితులయ్యారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర నేతకాని మహోర్ విద్యార్థి సంఘం అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘం భవిష్యత్తు కార్య చరణ గురించి మాట్లాడడం జరిగింది. ఇదే సమావేశంలో కాటారం మండలం చిధినపల్లి పంచాయతీకి చెందిన బీరెల్లి రజిని కుమార్ నేత రజనీ కుమార్‌ను నగర నేతకాని మహోర్ విద్యార్థి సంఘం ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో నేతకాని ఉస్మానియా ప్రొఫెసర్ జాడి ముసలయ్య, అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత, రిటైర్డ్ ఈఈ జాడి మదనయ్య న్యాయవాది రాజేష్, అధికార ప్రతినిధి ఆర్.శివ కార్తీక్, వినోద్, భాను ప్రసాద్, రామకృష్ణ, సాయి, నేతకాని రాష్ట్ర నాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రొఫెసర్ ముసలయ్య, ముడిమడదుల శంకర్‌లకు నూతనంగా హైదరాబాద్ ఇంచార్జ్ గా ఎన్నికైన రజని కుమార్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

టాలీవుడ్ కార్మికుల వేతనాలు పెంచాలి

కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు

చిక్కడపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త: తెలుగు సినీ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ అమ్మిరాజు, కోశాధికారి అలెగ్జాండర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కార్మిక శాఖ కార్యాలయంలోని ఆ శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు మూడు సంవత్సరాలకు గాను 30శాతం పెంచాలని కోరారు. నిర్మాతల అసోసియేషన్‌లతో మాట్లాడి గురువారం మరో మారు సమావేశమవుతామని గంగాధర్ తెలిపారన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

నార్సింగి, ఆగస్టు 5 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ ప్రతినిధులు శ్రీశైలం, రమేష్ ప్రసాద్‌లు కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేశారు. వీలైనంత త్వరగా వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని కమిషనర్ హామీనిచ్చారని కాలనీ వాసులు తెలిపారు.

కెసిఆర్ నప్రజలకు క్షమాపణ చెప్పాలి

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 5, ప్రభాతవార్త : తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానని, జనాన్ని నమ్మించి వేలకోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబం ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్‌చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలి పోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి పూర్తి బాధ్యత తీసుకోవాల్సిందే కెసిఆర్ అని, ఆయన అసెంబ్లీకి వచ్చి బహిరంగంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు.

మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సాయం

నిజాంపేట్, ఆగస్టు 5, ప్రభాతవార్త : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళ వారం నాడు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఐటి ర్యాంక్ సాధించిన పేదింటి సరస్వతీ పుత్రిక పానుగోతు ధనలక్షి ్మకి దాత బి. స్వప్న (అసి స్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ) వారి సహకారంతో రూ. 15వేలు ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా, దామరచెర్ల మండలం, వీర్లపాలెం గ్రామానికి చెందిన పానుగోతు సైదా నాయక్ సునీత రెండో కుమార్తె ధనలక్షి ్మ ఈ ఏడాదిలో జేఈఈ మెయిన్స్‌లో పుదుచ్చేరి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించింది. తండ్రి సైదా నాయక్ మార్బుల్ పాలిష్ మిల్లులో దినసరి కూలిగా పనిచేస్తూ నలుగురు పిల్లల్ని చదివిస్తున్నాడు. ధనలక్షి ్మ అడ్మిషన్ ఫీజు కొరకు ఇబ్బందిలో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలబడి ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈ

చెక్కును అందజేస్తున్న దృశ్యం

వాటర్ ట్యాంకర్ ఢీకొని బిటెక్ విద్యార్థి మృతి

కొంపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త : వేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిరక్ష ్యంతో

రేషన్ కార్డుల పంపిణీలో రగడ

(మొదటి పేజీ తరువాయి)

ఆమె అన్నారు. అయితే ఇంకా సభలో గొడవ చల్లారకపోగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పరస్పరం దూసుకు వచ్చి ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు వారిని విడిపించాల్సి వచ్చింది.

కార్యక్రమాన్ని బహిష్కరించిన సబితారెడ్డి..

రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని నిరసిస్తూ చివరకు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి ఎమ్మెల్సీ వాణిరెడ్డితో కలిసి వేదిక దిగారు. అయితే ఆమె సభ నుండి వెళ్తుండగా బిఆర్ఎస్ నేతలు అడ్డుకొని బైఠాయించారు. చివరకు పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని బయటకు తీసుకెళ్ళడానికి నానా అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు మీడియా ప్రతినిధులను బలంగా నెట్టివేయడంతో స్వల్ప గాయాలకు గురి కాగా విలేకరులు బయటకు వచ్చి మెరుపు ధర్నాకు దిగారు. ఈ మేరకు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలేకరులకు సబితారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపి బైఠాయించారు.

రేషన్‌కార్డులను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

అయితే స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రోటోకాల్‌పై నిరసన వ్యక్తం చేసి కార్యక్రమాన్ని బహిష్కరించి వెళ్ళి పోయిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో తప్పిన పెను ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

కాబట్టి సరిపోయింది. అదే ఏ స్కూల్ బస్సో..కారో..ఆటో అయితే పరిస్థితి ఏంటీ అనే భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. జరిగిన ఘటన మాత్రం పాకింగ్‌కు గురిచేసింది. ఎందుకంటే నగరంలో చాలా చోట్ల చాలా ప్రాంతాల్లో నాలాలపై ఇలాగే రోడ్లు ఉన్నాయి. ఇప్పుడు వాటి పరిస్థితిని తలచుకుని సిటీజనం భయపడుతున్నారు. వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

అనుమతులు లేని ఆస్పత్రులపై కొరడా

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా అనుమతులు ఇచ్చే ముందు అన్ని డాక్యుమెంట్లను క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ చట్టం 2010 (రిజిస్ట్రేషన్ రెగ్యూలేషన్) 2022 ప్రకారం పరిశీలన చేయాలని సూచించారు. జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా పోలీస్ అధికారులతో ఎస్‌పిహెచ్‌ఓలు అనుమతి లేని ఆసుపత్రులపై కేసులు నమోదు చేయాలని అలాగే ఆస్పత్రులలో ఏమైనా మార్పులు ఉంటే అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలో ఉన్న ఆసుపత్రులలో ఆయుష్ వైద్యులు అలోపతి వైద్యం అందిస్తున్నారని అట్టి ఆసుపత్రులపై తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని పర్మినెంట్ రిజిస్ట్రేషన్ అలాగే రెన్యువల్ కొరకు 374 ప్రైవేట్ ఆసుపత్రులు దరఖాస్తు చేసుకోగా అందులో 322 దరఖాస్తులకు ఎస్‌పిహెచ్‌వో ఆమోదం కై సమర్పించగా అట్టి ఆసుపత్రులలో పోలీసులతో పాటు జాయింట్ టీం అధికారులు మరల పరిశీలన చేసి వారంలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే తనిఖీ సమయంలో వాడే చెక్ లిస్టును సమీక్షి స్తూ ముఖ్యంగా వైద్యుల ఆధారాలు, వారిపై లేదా ఆ క్లినిక్ పై నమోదయిన కేసుల పై దృష్టిపెట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్. వెంకటి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్. జయమాలిని, డిఎంఓ రాములు, డిప్యూటీ డిఎంఓ అంజయ్య గౌడ్,డి ఐ ఓ డాక్టర్. శ్రీధర్, ఎస్ పి హెచ్ ఓ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్నాప్ చాట్‌లో వల

(మొదటిపేజీ తరువాయి)

ప్రేమ పేరుతో బాలికను లోబర్చుకున్నాడు. రెండు నెలలుగా నిందితుడు బాలిక ఇంట్లోనే నివసిస్తున్నాడు. విషయం తెలుసుకున్న తల్లి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు నిందితునిపై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించామని మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

మందుల కొరత రాకూడదు

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్స్ లలో ఏఎన్ఎంలచే ఇంటింటి ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా రోగులతో మాట్లాడుతూ వైద్యం సరియైనరీతి అందుతుందా, వైద్యులు సమయానికి వస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం వివిధ వార్డులు, ఓపి విభాగాన్ని పరిశీలించి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, డాక్టర్ రుక్సానా పర్వీన్, పిహెచ్ఎన్ శకుంతల, సూపర్వైజర్ వెంకట్, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హస్తినకు చేరిన బిసి ఫైట్

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ నేతలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన కాంగ్రెస్ పోరుబాట ధర్నా కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నగర కాంగ్రెస్ సీనియర్ నేతలు స్వాగతం పలికారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, ఆదమ్‌రాజ్, డాక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, పిసిసి మాజీ కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ కుమార్ గుప్తా, రామ్మోహన్, శ్రీకాంత్, సతీష్ తదితరులు మహేష్‌కుమార్ గౌడ్‌కు స్వాగతంపలికి పుష్పగుచ్చలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలపై చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచ స్థాయిలో పోటీకి సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

డాక్టర్ నీరజ.కార్యక్రమం సమన్వయకర్తలు డా.మల్లిఖార్జున్, డా.ఘాన్సీ, డా.రవీంద్ర, ఇఫత్ ఉన్నీషా,డా.శిరీషా, డా.రామా రావు, లలిత, చైతన్య, రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన నలభై మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా

నిర్మాణ సంస్థ బ్లాస్టింగ్

స్కూల్ మీద ఎగిరిపడిన బండరాళ్లు

పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు

గచ్చిబౌలి, ఆగస్టు 5 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా ఓ బహుళ అంతస్థుల నిర్మాణ సంస్థ చేపట్టిన బ్లాస్టింగ్ పక్కనే స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులను ప్రమాదంలోకి నెట్టింది. బ్లాస్టింగ్ కారణంగా బండరాళ్లు ఎగిరి స్కూల్ మీద పడడంతో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ విషయమై స్కూల్ నిర్వాహకులు గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొండాపూర్‌లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న నమిశ్రీ నిర్మాణ సంస్థ సెల్లార్ తవ్వకం చేపట్టింది. సెల్లార్ తవ్వకంలో భాగంగా బండరాళ్లు రావడంతో వాటిని పగుటగొట్టేందుకు మంగళవారం మద్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో బ్లాస్టింగ్ చేపట్టింది. కంట్రోల్డ్ బ్లాస్టింగ్ చేపట్టాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేపట్టడంతో ఒక్కసారిగా బండరాళ్లు ఎగిరిపడి పక్కనే ఉన్న చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్ మీద పడ్డాయి. ఆ సమయంలో కొంతమంది విద్యార్థులు గ్రౌండ్‌లో ఆడుకుంటుండగా, లంచ్ సమయం కావడంతో మరికొంతమంది ఆరుబయట ఉన్నారు. ఒక్కసారిగా దూసుకువచ్చిన బండరాళ్లతో భయాందోళనకు గురైన విద్యార్థులు తరగతి గదుల్లోకి పరుగులు తీశారు. బండరాళ్లు పడడం, విద్యార్థులు పరుగులు తీయడంతో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. బ్లాస్టింగ్ రాళ్ల పడడంతో స్కూల్ యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలుస్తుంది. మరోవైపు నమిశ్రీ నిర్మాణ సంస్థ సరైన జాగ్రత్తలు తీసుకోకుండా బ్లాస్టింగ్ చేపట్టడంతో బండరాళ్లు తమ స్కూల్ మీద పడ్డాయని చిరాక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రంజిత్ గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా విద్యార్థులు గాయపడినట్లు ఎటువంటి పిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

It is to inform to the General Public at large that My Client A. Pavan Kumar, S/o A Sesha Sai R/o Flat No.801, C Block, Aparna Hills park Silver Oaks Near Gangaram Cheruvu Chandanagar Ranga Reddy District is intending to Develop the Schedule of Property i.e., All that the open Plot No. No.5 (Corresponding Old Open Plot bearing Nos.389 to 396 Parts), in Survey Nos. 327, to 332, 464, 465, 470, to 473, 475, to 482, admeasuring 891 Square yards, or 745 Square meters, along with undivided share of land admeasuring 46 Square yards, which was left for common roads, as shown in the plan annexed herewith, situated at ALLWYN COLONY, WARD No.16 of Patancheru, Medak District, from its Lawful owner and possessor Sri. B. Yogeeswara Rao, My client appeal to the public that, If any person/s, Financial Institutions, Banks having any right title, claim or objections in respect of above mentioned property may Contact the undersigned or my client within Seven (7) days from the date of publication of this notice with documentary evidence to substantiate their claim. After the expiry of Seven Days period no claim or whatsoever shall be entertained.

CHANDRA SEKHAR SUNKU
ADVOCATE
H.NO.83-191/136 (188/C),
VENGAL RAO NAGAR COLONY,
HYDERABAD - 500 038
PH No. 9247408839

ఫీజు విత్ డ్రా గడువును పొడిగించాలి

◆ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్లో లోటుపాట్లను సరిదిద్దండి
◆ బిసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

హైదరాబాద్, ఆగస్టు 5 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ద్వారా సీటు పొందిన విద్యార్థులు చెల్లించిన కళాశాలల ఫీజు విత్ డ్రా గడువును ఈ నెల 23వ తేదీ వరకు పొడిగించాలని బిసి విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాచిగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌన్సెలింగ్ ద్వారా సీటు పొందిన విద్యార్థులు లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఫీజును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో జాతీయ స్థాయి ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ తదితర కేంద్ర ప్రతిష్టాత్మక సంస్థలో ప్రవేశాల కోసం సెంట్రల్ సీట్ ఆలోకేషన్ బోర్డు (సీఎస్ఏబీ) కౌన్సెలింగ్‌ల్లో అనేక మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. సీఎస్ఏబీ మూడో రౌండ్ సీట్ల కేటాయింపు ఈ నెల 19న జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఇంజినీరింగ్ కళాశాలల ఫీజు విత్ డ్రా గడువును పెంచాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిలింగ్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సీట్ల కేటాయింపులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని, అమ్మాయిల కోటా సీట్లను నిబంధనలకు విరుద్ధంగా అబ్బాయిలకు కేటాయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడి ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్లో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్ది విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నేతలు నరేష్, కిరణ్, వరుణ్, అర్జున్, గోపి, వినయ్ పాల్గొన్నారు.

మహిళ సమస్యలపై ఉద్యమాలు చేపడతా : కన్యగారి లక్ష్మి

అత్తాపూర్ జూలై5, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభ మొయినాబాద్‌లో జరిగిన సభలో 65 మంది కౌన్సిల్ సభ్యులలో రాజేంద్రనగర్ మండల్ బుద్వేల్ నివాసి కన్యగారి లక్ష్మికి భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేందర్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఉపాధ్యక్షురాలుని జిల్లా సెంటర్ నుంచి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికకు సహకరించిన రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారికి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి రియాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులకు జిల్లా కౌన్సిల్ సభ్యులకు రాజేంద్ర నగర్ మండల భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు ఉద్యమ అభివందనాలు తెలియజేశారు. కన్యగారి లక్ష్మీ మాట్లాడుతూ...మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షురాలు కే.మునేశ్వరి మండల కౌన్సిల్ సభ్యులు ఆర్.మోనిక కె.జ్యోతి శాలిని, పద్మ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో బయల్పడిన హనుమంతుడి విగ్రహం

అత్తాపూర్ జూలై5,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీలో మంగళవారం ఆశ్చర్యకర ఘటన చోటుచేసుకుంది.ఇందిరా గాంధీ సొసైటీ వద్ద జరుగుతున్న మట్టిచెదును పనుల సమయంలో హనుమంతుని విగ్రహం బయటపడింది. మట్టిలో నుంచి హనుమంతుని విగ్రహం వెలికి రావడంతో ఈ విషయం వెంటనే పరిసర ప్రాంతాల అంతట వ్యాపించడంతోకొద్ది సేపటిలోనే పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు ఘటన స్థలానికి చేరుకొని హనుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు.ప్రస్తుతం అక్కడ భక్తుల రద్దీ నెలకొంది. పూజారులు, స్థానికులు ఈ ఘటనను దైవ సూచనగా భావిస్తున్నారు.

మాది చేతల ప్రభుత్వం : మంత్రి శ్రీధర్ బాబు

-రాజేంద్రనగర్ నియోజకవర్గం పేదలకు రేషన్ కార్డుల పంపిణీ

అత్తాపూర్ జూలై5, ప్రభాతవార్త : మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.మంగళవారం ఆరంఘర్ చౌరస్తాలో ఓఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిలు హాజరై రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పేద ప్రజలకు అందజేశారుఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 10 సంవత్సరాల కాలం నుంచి కొత్త రేషన్ కార్డులు కావాలని ఎదురు చూస్తున్న ప్రజలకు ఇది ఒక పండుగా లాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని పేద ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు.గత పదేళ్లు అధికారంలో ఉన్న తీళీళీ ప్రభుత్వంలో మీ సేవల, మండల రెవెన్యూ ఆఫీసుల, రేషన్ కార్డు అధికారుల ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యామని ఇంకా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పార్టీలకు అతీతంగా బిఆర్ఎస్, బిజెపి అని తేదా లేకుండా అందరికి సంక్షేమ పథకాలు ఫలాలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు.రేషన్ కార్డు ఉండడం సమాజంలో ఓ గుర్తింపు అని ఆరోగ్య శ్రీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం అని అన్నారు.అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందన్నారు, ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు.

ఆర్టీసిలో అప్రెంటిస్ ఉద్యోగాల మేళా

కంటోన్మెంట్,ఆగస్టు 5 ప్రభాతవార్త: ఆర్టీసి సికింద్రాబాద్ రీజినయన్ పరిధిలోని 11 డిపోలలో గ్యారేజ్ ఆపరేషన్ ఆఫీస్ విభాగాల్లో పని చేయుటకు ఆసక్తి గల ఇంజనీరింగ్, గ్రాడ్యుయేట్స్, మెకానికల్, ఆటో మొబైల్,ఎలక్ట్రికల్స్, డిప్లమో,నాన్ ఇంజనీరింగ్‌లో బిఏ,బికాం, బిఎస్సీలు పూర్తి చేసి 2021 సంవత్సరం తరువాత ఉత్తిర్ణులైన వారు 3 సంవత్సరాల అప్రెంటిస్ చేయుటకు ఈ నెల 7,8 తేదీల్లో సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్‌లోని ఆర్.ఎం.కార్యాలయంలో ఆసక్తి గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొని నమోదు చేసుకోవాలని ఆర్టీసి రీజినల్ మేనేజర్ సువరిత తెలిపారు.

కానిస్టేబుల్ ఆత్మహత్య యత్నం

కంటోన్మెంట్,ఆగస్టు 5 ప్రభాతవార్త: పోలీస్ శాఖలో సస్పెండ్ అయి ఆర్థిక ఇబ్బందులతో ఓ కానీస్టేబుల్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన చిలుకల గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ నగర్, మోహన్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న 2010 బ్యాచ్‌కు చెందిన కానీస్టేబుల్ టీ.కిరణ్ మీర్ చౌక్ పోలీస్ స్టేషన్‌లో కానీస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వాహనలో అవకతవకల వల్ల 8 యేండ్ల క్రితం కిరణ్ సస్పెండ్ అయ్యాడు.సస్పెన్షన్ ఎత్తి వేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనో వేదనకు గురైన కిరణ్ ఈ నెల 4వ తేదీన (సోమవారం రాత్రి) ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించకున్నాడు. 60 శాతం గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కిరణ్ సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కిరణ్‌కు బార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కేసును చిలుకల గూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ఆటో ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి

చార్మినార్,ఆగస్టు 5 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.....శివరాంపల్లి ప్రాంతానికి చెందిన చెన్నయ్య గౌడ్ (50) ఆదివారం రాత్రి పురానాపూల్ దర్వాజా రహదారి మీదుగా వెళుతున్నాడు.అదే సమయంలో చెన్నయ్య గౌడ్‌ను ఆటో ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చెన్నయ్య గౌడ్ మృతి చెందాడని పోలీసు లు తెలిపారు.ఈ కేసును కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం.21. పని యొక్క పేరు : 01 నం. పని కొరకు. GHMC, సర్కిల్-11, రాజేంద్రనగర్‌లో నిల్వనీరు తొలగింపు నిమిత్తం డ్రైనింగ్ ఏర్పాటు పని. అంచనా మొత్తం/ECV: రూ.5.50 లక్షలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది, సమయం, తేది: 05.08.2025 ఉ.10.30గం. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం : తేది: 08.08.2025 ఉ.10.31గం.వద్ద. EE/SE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నం.11, GHMC. సెల్ నం: 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR) GHMC.

DIPR.NO. 6041-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 05.08.2025

IN THE COURT OF THE HONOURBALE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT. HYDERABAD.
O.S.NO. 825 OF 2025

Between:
Thota Harish alias Pendyala Harish Son of late Thota Veeraiah, Aged about 61 years, Occu: Business, R/o H.No.3-9-42, Plot No.15 Flat No.G-10, TNR Vaishnavi Apartments Ashwini Nagar, West Marredpally, Secunderabad-500026 TG
...Plaintiff

AND

1) Kuruma Mallesh S/o K.Ramulu, Aged about 40 years, Occ: Business, R/o H.No.15-3-65, Goliguda Chamman, Hyderabad
2) All Concerned
....Defendants

To:
All Concerned.
....2nd Defendant

Please take notice that the above named Plaintiffs filed the above suit for Declaration Declaring the Plaintiff as sole and absolute owner and possessor of the suit schedule property bearing House No. 5-1-959 to 5-1-961, Portion of Ground floor marked as Unit I, comprising plinth area of 496 Sft. together with 27 Sq.yards of Undivided share of land, situated at Gowliguda, Hyderabad, in pursuance of the Regd. Will Deed executed by his deceased maternal grand-mother Smt. Thota Suguna vide Document No. 150/11/2007 dated 31.10.2007 Regd. before the Jt.SRO, Hyderabad. The above suit stands posted to 16.09.2025. If any person/s is/are claiming to be the legal heirs of the said deceased Smt. Thota Suguna, OR, having any objection in granting the said relief/s, may appear before the said court on the said time at 10.30 a.m. either in person or through your Advocate/s and submit your contentions through documentary evidence. If you fail to appear on the above said court on the date and time mentioned above, the matter will be heard and decided exparte.

(By order of the Court)
Kolla Sanjeeva Reddy
Advocate
Plot No.35, Rukmini Enclave
Sundaram Colony, Macha Bollarum
Secunderabad-500010 TG
Cell No. 9246524030
Email:sanjeev.kolla@gmail.com

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 3100 of 2025

Between:
1. Marri Prabhakar Reddy, S/o late Hanumanth Reddy, Aged about 75 years, Occupation: Agriculture.
2. Marri Narotham Reddy, S/o. Prabhakar Reddy, Aged about 51 years, Occupation: Agriculture, Both R/o. H.No. 17-1-389/20/A, Prashanth Nagar, Saidabad, Hyderabad.
3. Marri Sudheer Reddy, S/o. Prabhakar Reddy, Aged about 48 years, Occupation: Agriculture, R/o. Villa No. 277, Legend Chimes, Near: Rockwell School, Kokapet, Ranga Reddy District, Hyderabad-500 075.
...Plaintiffs

And

1. The Tahsildar, Saidabad Mandal, Hyderabad.
2. All Concerned
..Defendants

To
(D-2) All Concerned

That the general public are hereby informed that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of the deceased Marri Andalu @ Marri Shakunthala, who died on 7-02-2025.

That the above suit posted on 29-8-2025 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court on 29-8-2025 at 10:30 AM either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

By Order of the Court
Sd/- M/S G.SUDHAKAR REDDY
Advocates
Plot No. 131, Sai Ram Nagar Colony, Champapet, Hyderabad-79.
Ph: 9848470673.
Counsel for the Plaintiffs

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: MEDCHAL-MALKAJGIRI DIST; AT :: KUSHAIGUDA
O.S.No. 531 of 2025

Between:-
Mr. Sadhu Dhanraj and - others
.....Plaintiffs

AND

The Mandal Tahsildhar - Kapra and another
....Defendants

To
All Concerned

The General public hereby informed that Mr. Sadhu Dhanraj and (4) other have filed suit for Declaration of Legal Heirs to declare the Plaintiffs are the legal heirs of Late SADHU PUSHPAMMA who was died on 26th June, 2024 and father Late Sadhu Sadhu Sudarshan was also died on 6th June, 2014. The case is posted for any claims are objections on **16-09-2025** from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble Principal Junior Civil Judge :: M.M. Dist at Kushaiguda on **16-09-2025 AT 10:30 AM** failing which the matter will be decided on the material available.

// BY ORDER OF THE COURT //
Sd/-
SURENDER RAO PENCHALA
ADVOCATE
H.No.LIG - 97, TSIIC Col

చైతన్య నగర్‌లో మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం ఆగస్టు.5.ప్రభాతవార్త :

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో నిర్వహించిన మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ మరియు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశుభ్రకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ రమేష్ బాబు, శానిటేషన్ డిఈ నీలిమ,ఎఈ రవీందర్ రెడ్డి, గోపాలకృష్ణ,కాలనీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, క్రాంతి రెడ్డి మరియు శానిటేషన్ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య మరియు ఎస్ఎఫ్ఎలు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

సమస్యల సాధనకై ఛలో హైదరాబాద్

వనస్థలిపురం. ఆగస్టు.5.ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంఘాల సమన్వయ కమిటీ పిలుపుమేరకు ఈ నెల 11 న నగరంలోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నా కు రిటైర్డ్ కళాశాల అధ్యాపక సంఘ పెన్షనర్లు సమాయత్తం కావాలని తెలంగాణ రిటైర్డ్ కళాశాల అధ్యాపక సంఘం హైదరాబాద్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.ఎచ్.విద్యా సాగర్,డాక్టర్. కె.నెహ్రూప్రసాద్ లు పిలుపునిచ్చారు.పెన్షనర్లను ప్రభుత్వం ప్రతి సందర్భంలో గుర్తుంచుకునే విధంగా మహాధర్నాను జయప్రదం చేసేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి పెన్షనరు ఆగస్టు 11 న ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు కదలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల సాధనకు కలసి కట్టుగా పోరాటం చేయాలని కోరారు.

బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ

పుస్తక ఆవిష్కరణలో దత్తాత్రేయ, బాల్ రెడ్డి

హయత్ నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం పెద్దఅంబర్ పేటలోని బీజేపీ జాతీయ నాయకులు కళ్లెం బాల్ రెడ్డి తన నివాసంలో ఇచ్చిన తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ ఆత్మకథ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళ్లెం బాల్ రెడ్డి మాజీ గవర్నర్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పాపయ్య గౌడ్, గంట ప్రభాకర్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్ యాదవ్, షకీల్ మీర్జా, నూకల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘంలో కమిటీ సమావేశం

తుర్కయంజాల్ ఆగస్టు5,ప్రభాతవార్త : సహకార సంఘం పి ఐ సి కమిటీ సమావేశము సంఘ పి ఐ సి చైర్మన్ మరియు టేస్కబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అధ్యక్షతన సహకార సంఘం ప్రదాన కార్యాలయంలో మంగళవారం కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన సభ్యులుగా (23) మందిని చేర్చుకోనైనది,(24) మంది రైతులకు (2.65 కోట్ల రెండు కోట్ల అరువది ఐదు లక్షల రూపాయలు అప్పులు మంజూరు చేయనైనది, సంఘ 202425 ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్ సర్టిఫికేట్ ను ఆమోదించనైనది, 2025-2026ఆర్థిక సంవత్సరం 1 మే నుండి 31జులై 2025 మూడు నెలల జమ ఖర్చులు ఆమోదించనైది. మరియు సంఘ సభ్యుల సంక్షేమం కొరకు ఇతర అభివృద్ధి కార్యక్రమములు చేయుటకు ఆమోదించనైనది. ఈ ఈ సమావేశంలో , , సంఘ పిఐసి మెంబర్లు కొత్త రాం రెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మ రెడ్డి, కోండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణ రెడ్డి, సామ సత్య నారాయణ రెడ్డి, మరియుసంఘ సెక్రెటరీ వై.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధితో పేదలకు ఎంతో మేలు: మల్ రెడ్డి రాంరెడ్డి

హయత్ నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త :

చెక్కును అందిస్తున్న మల్ రెడ్డి రాంరెడ్డి.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఎల్బీ నగర్‌కు చెందిన మధుకర్ అన్నా రోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆయన వైద్యానికి 60వేల రూపాయలు అవసరం అయ్యాయి. విషయం తెలుసుకున్న మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్యమంత్రి సహాయానిది నుండి సదరు మొత్తాన్ని మంజూరు చేయించారు. చైతన్యపురిలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం సదరు చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన పేదలు పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, నాయకులు, మధుకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు సహకరిస్తాం

ఇన్స్పెక్టర్ సైదులు సన్మానిస్తున్న విటల్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త: శాంతిభద్రతల విషయంలో పోలీసులకు తామ సహకరిస్తామని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విటల్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన స్టేషన్‌హౌస్ ఆఫీసర్ కే.సైదులును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో విట్టల్‌రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ నాయకులు పవన్‌కుమార్, గట్టు శ్రీనివాస్, రమణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరహరి, పోచిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీని బిఆర్ఎస్ అడ్డుకోవడం సరికాదు : మంత్రి శ్రీధర్‌బాబు

సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పేదలకు అందించే రేషన్‌కార్డుల పంపిణీని బిఆర్ఎస్ నేతలు అడ్డుకోవడం సరికాదని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని యెల్మేటి అమరేందర్‌రెడ్డి (వైఎఆర్) కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు హాజరైన మంత్రి లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు అవాంతరాలు సృష్టించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రేషన్‌కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం, అభివృద్ధిలో ప్రభుత్వం వెనకడుగు వేయదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కమీషనర్ సరస్వతి, పలువురు అధికారులు, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, బాల్‌నింగని జంగయ్య, వల్లపు సుభాన్ యాదవ్, గుడ్ల శ్రీనివాస్, పలువురు నాయకులు, రేషన్‌కార్డుల లబ్ధిదారులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులను పంపిణీ చేసి లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు: పక్కన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

రేషన్‌కార్డుల పంపిణీని కాంగ్రెస్ కార్యక్రమంగా మార్చారు: సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

గత అసెంబ్లీ ఎన్నికల్లో తన చేతిలో ఓడిపోయి మూడవ స్థానంలో నిలిచిన కెఎల్ఆర్‌ను పక్కన కూర్చొబెట్టుకొని రేషన్‌కార్డులను ఎలా పంపిణీ చేస్తారని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మల్లాపూర్‌లోని వైఎఆర్ కన్వెన్షన్‌లో ప్రోటోకాల్ లేకుండా నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీని బహిష్కరించి బయటకు వచ్చిన ఆమె మాట్లాడుతూ కార్యక్రమ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మరో 19 మంది కూడా పోటీ చేసి ఓడారు.. వారందరినీ వేదికపై కూరోబెట్టగలరా అంటూ ఆమె నిలదీశారు. పేదల రేషన్‌కార్డుల పంపిణీకి వందల మంది పోలీసు బలగాల బందోబస్తు ఎందుకనీ పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా మార్చారని ఆమె దుయ్యబట్టారు. ప్రోటోకాల్ పాటించని అధికారిక కార్యక్రమాలకు తమను ఎందుకు పిలిచారనీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా చేయదలచుకుంటే గాంధీ భవన్‌లో చేస్తే సరిపోయేదని ఆమె ఎద్దేవా చేశారు. రేపు అసెంబ్లీలో కూడా ప్రోటోకాల్ పాటించకుండా సభలోకి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన వారందరినీ కాంగ్రెస్ ప్రభుత్వం రానిస్తుందా అని ఆమె వ్యంగంగా అన్నారు. వచ్చే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొనే కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం దిగజారుతున్నదని ఆమె విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, పలువురు మాజీ కార్పొరేటర్లు, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి: పక్కన ఎమ్మెల్సీ వాణిరెడ్డి

నాచారం డివిజన్‌లో డ్రైనేజ్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు

-కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

నాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

నాచారం డివిజన్లో ఎక్కడ డ్రైనేజ్ సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై కార్పొరేటర్‌కు స్థానికులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి అయ్యా నాచారం మెయిన్ రోడ్డు నుండి చంద్ర గ్రాండ్ హోటల్ పక్క నుండి ఇదివరకు ఉన్న ఓపెన్ నాలా ద్వారా సాయి నగర్ కాలనీ లోనికి వర్షపు నీరు, డ్రైనేజీ నీరు వస్తుంది.ఇందులో సగం కంటే ఎక్కువ శాతం డ్రైనేజీ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఇంకా కొంత మిగిలి ఉండడంతో డ్రైనేజీ నీరు నిండి ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయని మిగిలిన సుమారు 50 మీటర్లు కూడా డ్రైనేజీ నిర్మించాలని కాలనీ ప్రతినిధులు డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ జలమండలి డీజీఎం సతీష్ తో మాట్లాడి మిగిలిన డ్రైనేజీ నిర్మించాలని సూచించడం జరిగింది తప్పకుండా చేస్తానని డీజీఎం హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీప్రెసిడెంట్ ఎం ఏ రావూఫ్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ మధు, కోశాధికారి రాజా,వెంకటేశ్వర్రావు, నవీన్, సునీల్, రాజు, సుధాకర్, చారి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న స్థానికులు

తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

నాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మల్లాపూర్ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి పలహార బండ్లు.. తోటెల్ల ఊరేగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ మల్లాపూర్ లో శాంతి యూత్ క్లబ్ ఎస్వీ శశిధర్ ఆధ్వర్యంలో, మల్లికార్జున్ నగర్ కాలనీలో పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో, అన్నపూర్ణ కాలనీలో సూర్యవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో, మరియు ఓల్డ్ మల్లాపూర్ బీరప్ప గడ్డ, ఓల్డ్ మల్లాపూర్ గాంధి బొమ్మ నుండి నిర్వహించిన తోటెల్ల ఊరేగింపు కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ కృషి

-సీఐగా బాధ్యతలు స్వీకరించిన సైదయ్య

-మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కృషితో పోలీస్ స్టేషన్ ఏర్పాటు

నేరేడ్ మెట్, ఆగస్టు 5 ప్రభాతవార్త :

శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలోని మోలాలిలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు అయింది. నూతన పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సైదయ్య నియమితులయ్యారు. మైనంపల్లి ని కలిసిన మోలాలి నూతన పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య...మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లో నూతన పోలీస్ స్టేషన్ మోలాలి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సైదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి శాంతిభద్రతల పరిరక్షణలో తమదైన పాత్ర పోషించాలని ఇన్స్పెక్టర్ కు సూచించారు. పోలీస్ స్టేషన్ భవనం కోసం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడిన మైనంపల్లి..నూతన మోలాలి పోలీస్ స్టేషన్ భవనం కోసం మున్సిపల్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో మాట్లాడి మోలాలి పరిధిలో ఉన్న వార్డు కార్యాలయాన్ని ప్రస్తుతం మోలాలి పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని మైనంపల్లి కోరారు. ఇందుకుగాను వారు సమ్మతించినట్లు మైనంపల్లి పేర్కొన్నారు. మోలాలిలో ఉన్న కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఖాళీ స్థలంలో మోలాలి పోలీస్ స్టేషన్ కోసం కోటిన్నర రూపాయలు నిధులు మంజూర య్యాయని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం ఆగస్టు 15వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు మైనంపల్లి పేర్కొన్నారు. మైనంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన మోలాలి వాసులు.... మోలాలిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మోలాలి వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలి

మొక్కలు నాటిన కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఆగస్టు 5, ప్రభాతవార్త

నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రల్ రాయల్ పార్క్ లో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ యువ వయోజన కార్మికుల స్వచ్ఛంద సేవకుల సమూహం ఆధ్వర్యంలో భూమిని రక్షించండి - మనం ఒకే కుటుంబం" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా 136 డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి స్వయంగా పాల్గొని మొక్కలు నాటారు. కాలనీ వాసులు, జీహెచ్ఎంసీ అధికారులు, వాలంటీర్లతో కలిసి పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగించే సందేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "అంతర్జాతీయంగా చేపడుతున్న ఈ ఉద్యమం మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ఎంతో ఉపకరిస్తుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతతో చెట్లను నాటి, వాటిని పరిరక్షించాలి" అన్నారు.కార్యక్రమంలో వాలంటీర్లు, కాలనీ సభ్యులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు

ప్రజల సమస్యలు తొలగిపోతాయి

భవిష్యవాణి చెప్తున్నా వెంకటమ్మ అమ్మవారు

ఎల్.బి.నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమస్యలు తొలగిపోతాయని రేణుకఎల్లమ్మ తల్లి దేవాలయం వ్యవస్థాపకురాలు, శ్రీమాతా శక్తిపీఠం దేవిఉపాసకులు పీఠాధిపతి గురుమాత సోమ వెంకటమ్మ అమ్మవారు పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్ లోని శ్రీరేణుకఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న రేణుకఎల్లమ్మ బోనాల ఉత్సవాల వేడుకల అనంతరం వెంకటమ్మ అమ్మవారు భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారు ఆశీర్వచనం చేశారు. రేణుక ఎల్లమ్మ తల్లికి నిత్యం పూజలు చేయాలని, అమ్మవారి ఆశీర్వాదంతో అన్ని సమస్యలు తొలగిపోతాయన్నారు. భవిష్యవాణి కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

జిల్లెలగూడ సిఎల్ఆర్ పాఠశాలలో బాలికల సంరక్షణపై అవగాహన

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డిఇఓ సుశీందర్‌రావు

సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలికల సంరక్షణ - ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి డిఇఓ సుశీందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ సుజాత, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలకృష్ణ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్, మల్లీశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లార్డ్స్ పాఠశాలల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు

కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

సరూర్‌నగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లెలగూడలోని లార్డ్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు లార్డ్స్ విద్యా సంస్థల విధానాలు, అకాడమిక్ ప్రణాళికలపై అవగాహన కల్పించారు. అదే విధంగా విద్యార్థుల పురోగతికి తీసుకునే చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ , ప్రిన్సిపాల్ మరియన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో పాఠ్య పుస్తకాలపై అవగాహన

కాగా బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశనం చేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీ ష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.